## క్లుప్తంగా

### గడప గడపలో సంక్షేమం


మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న కె.కె.రాజు

సీతంపేట: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 26వ వార్డు అక్కయ్యపాలెం, ఎన్‌టీ స్కూల్ ప్రాంతంలో వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, వార్డు ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మితో కలిసి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లేవారన్నారు. కానీ, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నాయకులే గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, డైరెక్టర్ పాండవ శ్రీను, బొడ్డేటి కిరణ్, వనాబు, శేషు, అమ్మాజీ, ఎం.సునీల్, శ్యామల, హరికృష్ణ, బాబ్‌జాన్, సుశీల, కామినాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

### నేడు జేసీఎస్ మండల సమీక్ష సమావేశం

సీతమ్మధార : జేసీఎస్ మండలం–1 (14, 24, 25) వార్డులకు సంబంధించి బుధవారం ఉదయం 10 గంటలకు సీతమ్మధార కేఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్లో సమీక్ష నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షురాలు, మాజీ కార్పొరేటర్ జి.వి.రమణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త హాజరవుతారన్నారు. ఆయా వార్డులకు సంబంధించిన రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు హాజరు కావాలని కోరారు.

### పవర్ లిఫ్టింగ్ విజేతలకు అభినందన


విజేతలతో రామకృష్ణారావు

మద్దిలపాలెం : పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకాలు సాధించిన విజేతలను ఆర్కే ఫిట్‌నెస్ మంత్ర అధినేత గున్న రామకృష్ణారావు అభినందించారు. ఈ నెల 5 నుంచి 10 వరకు నేపాల్‌లో జరిగిన ఎస్‌బీకేఎఫ్ 8వ అంతర్జాతీయ క్రీడల్లో గోల్డ్‌మెడల్ సాధించిన సీహెచ్ అప్పలరాజు, ఆర్ గణేష్, ఆర్.కుమార్, నారాయణ, సుధాకర్‌లను ఈ సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో వారిని సత్కరించి అభినందించారు. పాలమరశెట్టి శ్రీనివాసరావు, రాపేటి రాము, కోన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### చురుగ్గా డ్రైనేజీ నిర్మాణం

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు బోరావారి వీధిలో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గడప గడపకు మన ప్రభుత్వం కింద మంజూరైన రూ.20 లక్షలతో సీసీ డ్రైనేజీలు నిర్మిస్తున్నారు. పాత డ్రెయిన్ గట్లు తొలగించి, వెడల్పు చేసి డ్రెయిన్లు నిర్మిస్తున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వ్యక్తి అదృశ్యం

మద్దిలపాలెం : కంచరపాలెం పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. ఫిఫ్త్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలివి.. జ్ఞానాపురంలో భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తున్న ఆకుల జయేంద్ర కేజీహెచ్‌లో వార్డు బాయ్‌గా పని చేసేవారు. ఆర్థిక ఇబ్బందులున్నాయని చెప్పి ఇంట్లో నుంచి గత నెల 10న వెళ్లిపోయారు. ఇన్ని రోజులు కనీసం ఆచూకీ లేకపోవడంతో అతని భార్య ఆకుల అనురాధ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్. సాయి నేతృత్వంలో హెసీ మూర్తి కేసు దర్యాప్తు చేపట్టారు.



# నిత్యానందకరి.. సౌందర్య రత్నాకరి


మురళీనగర్‌లో అన్నపూర్ణగా లలితాదేవి

- అన్నపూర్ణాదేవిగా అమ్మవారి దర్శనం
- నేత్రపర్వంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

సీతంపేట : శరన్నవరాత్రి మహోత్సవాలు నియోజకవర్గంలో నేత్రపర్వంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అన్నసమారాధన నిర్వహించారు.

**అన్నపూర్ణగా లలితాదేవి**

లలితాపీఠంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. ఉదయం లలితాదేవికి పంచామృతాభిషేకం, అర్చన, గోపూజ, శతచండీ పారాయణ, మహాలింగార్చన, రుద్రాభిషేకం, అమ్మవారి గర్భాలయంలో శ్రీచక్రనవావరణ పూజలు చేశారు. సాయంత్రం ప్రత్యంగిరా భద్రకాళీ హోమం, మన్యుపాశుపత హోమం, చండీ హోమాలు జరిగాయి. బుధవారం మహాలక్ష్మి దేవి అలంకారంలో లలితా అమ్మవారు దర్శనమిస్తారని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు.

**పార్వతీశ్వరాలయంలో..:** పార్వతీశ్వరాలయంలోని పార్వతీదేవి మంగళవారం అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శివాజీశర్మ పర్యవేక్షణలో లలితా సహస్రనామార్చన, ఖడ్గమాలార్చన, గాయత్రి నామార్చన , చండీ హోమం జరిపారు. అమ్మవారి శ్రీచక్ర మేరువులకు మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం మహిళలు సామూహికంగా లలితాపారాయణ చేశారు. అమ్మవారు బుధవారం లలితా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు.


శ్రీ లలితాపీఠంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో లలితాదేవి

**నాగదేవతగా మహాలక్ష్మి దుర్గ**

సీతమ్మధార: ప్రసన్న వేంకటేశ్వరస్వామి వరాహావతారంలో బుధవారం దర్శనమిచ్చారు. సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా ఆలయంలో దేవీ నవరాత్రులు, వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. మహాలక్ష్మి దుర్గా అమ్మవారిని నాగదేవతగా ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. స్వామివారిని వరాహస్వామిగా అలంకరించారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు చేశారు. రాత్రి ఏడు గంటలకు వేంకటేశ్వరస్వామి తిరువీధి ఉత్సవం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ లలిత శ్రీనివాస్ జిల్లా బాలభవన్ బాలబాలికల కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో ఈవో శేఖర్‌బాబు, సిబ్బంది శివ, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.

**మురళీనగర్ లలితాదేవి ఆలయంలో..**

మురళీనగర్: దసరా ఉత్సవాల సందర్భంగా మురళీనగర్ లలితాదేవి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి దద్దోజనం ప్రసాదంగా సమర్పించారు. శ్రీ నాట్యతరంగిణి హర్షలత బృందం ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం అలరించింది.


మురళీనగర్ లలితాదేవి ఆలయంలో అలరించిన శాస్త్రీయ నృత్యం


పార్వతీశ్వరాలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో పార్వతీదేవి


వరాహావతారంలో ప్రసన్న వేంకటేశ్వరుడు


నాగదేవతగా మహాలక్ష్మి దుర్గా అమ్మవారు


లలితాపీఠంలో అమ్మవారి శ్రీచక్ర మేరువుకు పూజలు చేస్తున్న అర్చకులు

## వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు


పార్టీలో చేరిన వారితో కేకే రాజు

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్–3లో వార్డు ఇన్‌చార్జి నీలి రవి, రాజాన గంగరాజు ఆధ్వర్యంలో 200 మంది మహిళలు, యువత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందిరానగర్ సామాజిక భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు వారికి కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం వార్డులో పర్యటించిన కేకే రాజు ఆ ప్రాంతంలో సామాజిక భవన నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, సీనియర్ నాయకుడు కర్రి రమారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సిమ్మా శంకరరావు, కోటి రాజుసింగ్, భారత్, హసీనా భవ్య, రవి, పద్మావతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కొండవాలులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


ధర్మానగర్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేకే రాజు, కటుమూరి సతీష్

కంచరపాలెం: కొండవాలు ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు తెలిపారు. జీవీఎంసీ 48వ వార్డు శ్రీనివాసనగర్ కొండవాలు ప్రాంతంలో అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, మెట్ల మార్గాలకు మరమ్మతులు చేపడుతున్నామన్నారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ భరణికుమార్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలు గుర్తించి, రూ.20లక్షలు నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వార్డు కార్పొరేటర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి నీలి రవి, సీనియర్ నాయకులు కర్రి రమారెడ్డి, గంగరాజు, సత్యనారాయణ రెడ్డి, భూలోక, పద్మ, శంకరరావు, కుమార్, కోటి, వర్క్ ఇన్‌స్పెక్టర్ జె.నరేష్, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

**55వ వార్డులో.. :** జీవీఎంసీ 55వ వార్డు కంచరపాలెం పరిధి ధర్మానగర్‌లో ఆశీర్వాద్ కల్యాణమండపం వెనుక, జాతీయ రహదారి వీఎంఆర్‌డీఏ కల్యాణ మండపం వెనుక రెండు సామాజిక భవనాలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ శంకుస్థాపన చేశారు. సుమారు రూ.40లక్షల వ్యయంతో సామాజిక భవనాల నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్ కేవీఎస్ శశికళ, కో–ఆప్షన్ సభ్యుడు ఎస్.అప్పారావు, డీఈ భరణికుమార్, వార్డు అధ్యక్షుడు కాయిత పైడి రత్నాకర్, జేసీఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, సీనియర్ నాయకులు సిద్ధార్థ, వై.శ్రీనివాసరావు, వై.రాజు, గంగా మహేష్, బద్రి, ఎస్.సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, ప్రభుదాస్, ప్రగతి మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతకు రూపాలు లఘు చిత్రాలు

సీతంపేట : వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో దసరా సందర్భంగా రెండు రోజుల లఘు చిత్రాల ప్రదర్శన ప్రారంభమైంది. దేశ విదేశాలలో అవార్డులు పొందిన లఘు చిత్రాలను ఉచితంగా ప్రదర్శించారు. సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ సృజనాత్మకతకు ప్రతి రూపాలు లఘు చిత్రాలని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కూడా లఘు చిత్రాల ప్రదర్శన కొనసాగుతుందన్నారు. శ్రీమన్నారాయణ, ఉషారాణి, బి. చిన్నారావు, మహ్మద్ హుస్సేన్, చాట్ల బాబూరావు, బాబ్జి పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు


కంచరపాలెం జంక్షన్ వద్ద డివైడర్లను పరిశీలిస్తున్న ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు

మద్దిలపాలెం : ప్రమాదాలను నివారించే చర్యల్లో భాగంగా కంచరపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసులు స్ప్రింగ్ డివైడర్లు ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం అర్ధరాత్రి దాటాక కంచరపాలెం మెట్టు నుంచి ఎన్‌ఏడీ వరకు పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఆదేశాల మేరకు ఈ డివైడర్లు ఏర్పాటు చేసినట్టు కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలిపారు. ఈ క్రమంలో కంచరపాలెం, ఊర్వశి, ఐటీఐ, 104 ఏరియా, మద్దిలపాలెం, కరాస జంక్షన్లలో ప్రమాదాలు జరగకుండా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే ట్రాఫిక్ ఏడీసీపీ జి.శ్రీనివాసరావు, ఏసీపీ జి.రాజీవ్‌కుమార్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాహన చోదకులకు పలు సూచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌టీఎస్ మధ్య రోడ్డులో ట్రాఫిక్ విభజనకు వీలుగా ఈ స్ప్రింగ్ డివైడర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు తగ్గుముఖం పట్టే అవకాశం వుందని తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## జీవీఎంసీ అధికారుల కృషి భేష్

సీతమ్మధార : బాలల హక్కుల పరిరక్షణలో జీవీఎంసీ ఉన్నతాధికారుల కృషి భేష్ అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యుడు గొండు సీతారాం అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న తాటిచెట్లపాలెం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ సమస్యను స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఏడాది జూన్‌లో కమీషన్ సభ్యుడి దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన ఆయన పాఠశాలను పరిశీలించి నివేదికను జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ తక్షణం నూతన భవనంలోకి స్కూలును తరలించారు. దీంతో కమీషన్ సభ్యులు మంగళవారం జీవీఎంసీ కమిషనర్‌కు ప్రశంసాపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.వి.వామనరావు, ఫోరం కన్వీనర్ కె. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న గొండు సీతారాం

**తాటిచెట్లపాలెంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి..**

విశాఖ విద్య : తాటిచెట్లపాలెంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో హైస్కూల్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ జి. సీతారాం కోరారు. ఈ మేరకు మంగళవారం జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మను కలిసి చర్చించారు.

## రొమ్ము క్యాన్సర్‌కు అత్యాధునిక వైద్యం


మీడియాతో మాట్లాడుతున్న మహాత్మాగాంధీ క్యాన్సర్ రీసెర్చి హాస్పటల్ అధినేత మురళీకృష్ణ

సీతమ్మధార : అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రొమ్ము క్యాన్సర్‌ను నయం చేయవచ్చని మహాత్మాగాంధీ క్యాన్సర్ రీసెర్చి హాస్పటల్ అధినేత డాక్టర్ వూన మురళీకృష్ణ అన్నారు. మంగళవారం ఆశీలమెట్టలోని ఓ హోటల్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలోని అన్ని ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌లలో నిపుణులైన అంకాలజిస్టులు అందుబాటులో ఉన్నారన్నారు. 18 ఏళ్లుగా 8,500 మంది రొమ్ము క్యాన్సర్ బాధితులకు విజయవంతంగా చికిత్సలు చేసినట్టు తెలిపారు. రొమ్ము క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారిందన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను ముందుగా గుర్తించి చికిత్స అందిస్తే నయం అవుతుందన్నారు. మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యసేవలందిస్తోందన్నారు.

## కొట్లాట కేసులో పలువురి అరెస్ట్

సీతమ్మధార : ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొట్లాట కేసులో పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. క్రౌన్ బేకరీ సమీపంలో సాక విశ్వేశ్వరరావు అనే వ్యక్తి భవన నిర్మాణ సామగ్రి విక్రయిస్తుంటాడు. సీతంపేటకు చెందిన శివగణేష్ (బిల్డర్ ) విశ్వేశ్వరరావు వద్ద బిల్డింగ్ మెటీరియల్ కొనుగోలు చేస్తుంటాడు. అయితే సామగ్రి అధిక ధరలకు విక్రయిస్తున్నాడనే విషయంపై ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో విశ్వేశ్వరరావు గణేష్‌పై చేయి చేసుకోవడంతో అతను తన తమ్ముడికి ఫోన్‌లో విషయం తెలిపాడు. అతను స్నేహితులతో కలిసి వచ్చి బీరు బాటిల్స్, కర్రలు, రాళ్లతో విశ్వేశ్వరరావు వర్గంపై దాడికి దిగాడు. ఘటనలో ఇరు వర్గాల తలలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని సీఐ విజయకుమార్ నేతృత్వంలో విశ్వేశ్వరరావు, వెంకటేష్, వెంకట్, భీమేశ్వరరావు, శివగణేష్ వినయ్, జస్వంత్, ఆనందకుమార్ తదితరులపై కేసు నమోదు చేశారు.

# ప్రజల చెంతకే వైద్యం.. సీఎం జగన్ ధ్యేయం

- జగనన్న ఆరోగ్య సురక్షలో పలువురికి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు
- హాజరైన కె.కె.రాజు, స్థానిక నేతలు


మందులు పంపిణీ చేస్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె. రాజు


పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న కె.కె.రాజు తదితరులు

సీతమ్మధార : జగన్నన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం అని ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 24వ వార్డులోని రేసపువానిపాలెం డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో నిర్వహించారు. 124 సచివాలయం పరిధిలో జరిగిన ఈ కార్యక్రమం కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కె.కె. రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్న ఘనత వైఎస్సార్ ప్రభుత్వానిదే అన్నారు. సుమారు 500 మంది పరీక్షలు చేయించుకుని వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మన్మోహర్, సచివాలయ అడ్మిన్ పార్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ కర్రి మురళీకృష్ణారెడ్డి, ఎం.సునీల్, దల్లి రామకృష్ణారెడ్డి, నాయకులు, బోర రామిరెడ్డి, నీలాపు కామేశ్వరరెడ్డి, గురుమూర్తి, జొన్నలగడ్డ చిన్నా, వలంటీర్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం : జీవీఎంసీ 51వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ మేరకు వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ కార్యక్రమంలో భాగంగా శిబిరాన్ని పరిశీలించారు. అంబేడ్కర్ కాలనీలో ఉన్న యూపీహెచ్‌సీ కేంద్రం ద్వారా మాధవస్వామి కల్యాణ మండపంలో మంగళవారం 287 సచివాలయం పరిధికి సంబంధించి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు విభాగాల వైద్యులు రోగులకు సేవలందించారు. బీపీ, షుగర్, కంటి, ఎముకలు, దంత, స్త్రీల వైద్య నిపుణులు పలువురిని పరీక్షించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి పాటు పడుతున్నారన్నా రు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల ని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా 252 మంది చికిత్స కోసం వచ్చి డాక్టర్ల సూచనలు తీసుకున్నారన్నారు. ఇందులో భాగంగా దంత చికిత్స కోసం ముగ్గురిని, సాధారణ వైద్యం కోసం ఐదుగురిని ప్రభుత్వ ఆస్పత్రులకు రిఫర్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యు లు, సచివాలయ అడ్మిన్, సిబ్బంది, వలంటీర్లు, స్టాఫ్ నర్సులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఇలా ఉండగా.. మంగాపురం కాలనీకి చెందిన సత్యం (70) అనే వృద్ధుడికి ఆరోగ్యం బాగులేకపోవడంతో కుటుంబ సభ్యులు జగనన్న సురక్ష కార్యక్రమానికి తీసుకువచ్చారు. వెంటనే వైద్యులు అతనికి సేవలందించి, ఉచితంగా మందులు అందజేశారు.

**ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎం భరోసా..**

మురళీనగర్ : ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా ఇచ్చేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఉత్తర సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె. రాజు అన్నారు. 49వ వార్డు అల్లూరి సీతారామరాజు నగర్‌లోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 49, 50 వార్డుల సచివాలయాల పరిధి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ పరీక్షలు చేయించుకున్న వారు ఆరోగ్యశ్రీ పథకం వర్తించక ఇతర ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుని ఆ బిల్లులు సమర్పిస్తే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బు చెల్లిస్తారన్నారు. ఈ శిబిరంలో 49, 50 వార్డుల ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్లు నీలి రవి, భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.రవికుమార్, ఎ.శ్రీను, బి.సరస్వతమ్మ, భూలోక, శంకర్, 49వ వార్డు కన్వీనర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

**249 సచివాలయం పరిధిలో..**

తాటిచెట్లపాలెం : సుబ్బలక్ష్మీనగర్ కల్యాణ మండపం వద్ద గల వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. జీవీఎంసీ 249 సచివాలయం పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో 43, 55 వార్డుల కార్పొరేటర్లు పి. ఉషశ్రీ, కేవీఎస్ శశికళ పాల్గొని ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ముందుగా సచివాలయం పరిధిలో గల ప్రజలకు వలంటీర్లు టోకెన్లు అందజేశారు. వీరిలో సుమారు 193 మంది శిబిరంలో పాల్గొన్నారు. జనరల్ సర్జన్, ఆప్తాల్మజీ, డెంటల్, ఆర్థో, గైనిక్ సంబంధిత స్పెషలిస్టు వైద్యులు సేవలందించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ దివ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కేస్ షీట్లు పరిశీలిస్తున్న రెయ్యి వెంకటరమణ


శిబిరానికి వచ్చిన వృద్ధుడు సత్యం


ఐసీడీఎస్ స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఉషశ్రీ, శశికళ

## సిక్కు కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందన


ఆనంద్‌ను సత్కరిస్తున్న ఫరూఖి

సీతంపేట: సిక్కు కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ఎ.ఎస్. ఆనంద్ వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్. ఫరూఖిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కయ్యపాలెంలోని కార్యాలయంలో ఆయన్ను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్‌ను దుశ్శాలువాతో ఫరూఖి సత్కరించారు. కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, గురుద్వారా కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు నవాబ్, మగ్బూల్, నిజాం, భాషా, అయూబ్, ఖాజా పాల్గొన్నారు.

## తహసీల్దార్ సచివాలయాల సందర్శన

సీతమ్మధార : స్థానిక అర్బన్ తహసీల్దార్ ఎం.ఆనందరావు మంగళవారం పలు సచివాలయాలను సందర్శించారు.దొండపర్తి, శ్రీనివాసనగర్ సచివాలయాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించి కన్వీనర్లతో చర్చించారు. విధులు నిర్వర్తిస్తున్న కొందరు సచివాలయ ఉద్యోగులు యూనిఫారాలు ధరించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.